తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
23 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

## ధరణిలో జరిగిన అక్రమాలపై

# దర్యాప్తు ఎప్పుడు..

రెవెన్యూ రికార్డులు తారుమారు.. టెంపరింగ్ చేసి కొల్లగొట్టిన ఎకరాలు ఎన్ని?

రాజకీయ పలుకుబడితో అక్రమాలకు పాల్పడిన బడా నేతలు ఎవరు




వార్తా మెయిన్ పేజీలో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో 28 ఇండ్లు మంజూరు కాగా, బొల్లక రేణుక, బొల్లక సరిత, బోల్లక అంజమ్మ ,కొరివి ఉప్పమ్మ, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అర్హులైన వారికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు . ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు మిగతా 2లో

# అభివృద్ధి చూసి ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు

## విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు తమ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,వేణా రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు జగదీష్ రెడ్డిలు దోస పహాడ్ గ్రామానికి ఒక ఇల్లు కూడా ఇవ్వకుండా తమ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, వేణారెడ్డిలు దోస పహాడ్ గ్రామానికి 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో ఓర్వలేక తమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.తమ నాయకుడు ఆరుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పనిచేసిన కూడా ప్రజల పక్షాన నిలబడే నాయకుడని అన్నారు.మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి రెండు సంవత్సరాలు మంత్రిగా పనిచేసి వేల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు చేన్న శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,సిద్ధులు కాంగ్రెస్ పార్టీకి జై కొట్టినందుకు వారిపై బైండవర్ కేసు పెట్టి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పిన హీనమైన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని అన్నారు.ఇకనుంచి తమ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊకోరని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో 29 గ్రామ పంచాయతీ సర్పంచ్లను 11 ఎంపీటీసీ స్థానాలను ఒక జడ్పిటి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నాని కోటేశ్వరరావు, దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ జానీ మియా, నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, కొండేటి బిక్షం రెడ్డి, ఇటిక్యాల శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షులు శివ, సందీప్ రాథోడ్, నకరికంటి వెంకన్న కేకే, దుబ్బ నాయక్, సద్దల నాగేష్, చనగాని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు...

# భవితతో దివ్యాంగులకు వరం : ఎమ్మెల్యే జారే





**చంద్రుగొండ, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** మనం ఏది చేసినా అది ప్రజలకు ఉపయోగ పడేలాగా ఉండాలి మరి అదే దివ్యాంగులకైతే ఏ రకంగా సహాయపడాలో వారికున్న కష్టాన్ని గుర్తించి సరైన వైద్యాన్ని అందిస్తే వారిలో చాలా వరకు మార్పులు వచ్చి మనతోపాటు కలిసి తిరిగి అవకాశం ఉంటుందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో భవిత భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన దివ్యాంగుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ పిల్లలను కనురెప్పల కాపాడుతున్న మీకు ప్రభుత్వం సైతం అండగా ఉంటుందని అందులో భాగంగానే భవిత ద్వారా చిన్న పిల్లలకు శారీరక అంగవైకల్యం కలిగిన వారికి అన్ని రకాలుగా తోడ్పాటు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు తాను అండగా ఉంటానని త్వరలో హైదరాబాద్ కు తీసుకువెళ్లి వారికి మెరుగైన చికిత్సకు ఎటువంటి శారీరక వ్యాయామాలు చేయించాలో ఎటువంటి మందులు వాడాలో తెలుసుకొని దానికి అనుగుణంగా మెరుగైన వైద్యాన్ని అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అవసరమైన కిట్స్ అందిస్తూ వాటి వల్ల వచ్చే ఉపయోగాలను తెలియజేశారు. వారంలో రెండు రోజులు భవిత ద్వారా ఆ భవనములో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన వ్యాయామ పరికరాలు ద్వారా మెరుగైన చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంఈఓ ఎం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్, దారం గోవిందరెడ్డి, సారేపల్లి శేఖర్, బొర్రా సురేష్, గుగులోతు బాబు,కిరణ్ రెడ్డి, గుగులోతు రాములు నాయక్, బుంగ శ్రీను, సంక శంకర్, బడుగు కృష్ణవేణి, ఇస్లావత్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# ఊరికెళ్తున్నారా ఇల్లు జర భద్రం..

## మండల ప్రజలకు పలు సలహా సూచనలు చేసిన ఎస్ఐ మేడ ప్రసాద్..



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దసరా పండుగకు ఊరు వెళ్తున్నారా ఇల్లు జరభద్రం అని మండల ప్రజలకు పోలీసులు పలు సలహాలు సూచనలు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సహకరించాలని అన్నారు. దసరా సెలవులకు మిగతా 2లో

# ఆర్థిక సాయం కోసం దివ్యాంగ విలేఖరి ఎదురుచూపు

- దీనావస్థలో కుటుంబం
- అనారోగ్య సమస్యలతో జీవన ప్రయాణం
- ప్రస్తుతం మంచానికే పరిమితమైన విలేఖరి



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రముఖ పత్రికలో పనిచేస్తున్న ఓ జర్నలిస్ట్ ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్న ఆయనకు మరో గట్టి దెబ్బ తగిలింది. సమాజ సంక్షేమమే ధ్యేయంగా మంచి చెడులను ప్రజలకు తెలియజేస్తూ తన కథనాలతో గుర్తింపు పొందిన ఆ విలేఖరి ఇప్పుడు దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన మందపాటి వెంకటరెడ్డి నమస్తే తెలంగాణ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్నారు. కాగా గత శనివారం రాత్రి 8:30 సమయంలో ద్విచక్ర వాహనంపై ఇరవెండి వెళ్లి తిరిగి వస్తుండగా మోతే కోయగూడెం సమీపంలో పెద్ద గుంతలో వాహనం అదుపుతప్పి క్రింద పడింది. ఈ సంఘటనలో తన కుడికాలు (పోలియో కాలు) మోకాలు పైన తొడ భాగం వద్ద ఎముక విరిగింది. గత వారం రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది శస్త్ర చికిత్స అనంతరం శనివారం డిశ్చార్జ్ అయ్యారు. ఇంతవరకు బాగానే ఉన్నా వెంకటరెడ్డి కుటుంబ స్థితిగతులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇదిలా ఉండగా 2019 - 2020 మధ్యకాలంలో ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాదు నిమ్స్ లో చికిత్స తీసుకున్నారు. ఆ సమయంలో లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికీ భద్రాద్రి జిల్లాలోని మీడియా మిత్రులు తల ఒక చెయ్యి వేసి తమకు తోచిన ఆర్థిక సాయం అందించి ప్రాణాలను కాపాడారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో యూనియన్ నాయకుల కృషితో ప్రెస్ అకాడమీ నుంచి కొంత ఆర్థిక సాయం అందింది. ఆ తరువాత ఇంటి వద్ద విశ్రాంతి తీసుకున్న సమయంలో కుటుంబ పరిస్థితులు భారంగా మారినప్పటికీ తనపై ఉన్న అభిమానం తో ఎవరికివారు కాపాడుతూ వచ్చారు. మూడు, నాలుగు సంవత్సరాల పాటు సాఫీగా జీవితం సాగుతున్న సమయంలో మరో ఎదురు దెబ్బ తగిలింది. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. షుగర్ లెవల్స్ 500 దాటడంతో పాటు ఒకానొక సమయంలో కోమాలోకి వెళ్లే పరిస్థితిని సైతం ఆయన ఎదుర్కొన్నారు. అలాగే గుండె సంబంధిత వ్యాధి కూడా వచ్చింది, వాటి చికిత్స కోసం 5 లక్షల రూపాయల వరకు ఖర్చు అయినాయి. ప్రస్తుతం దానికి సంబంధించి మందులు కూడా కొనసాగిస్తున్నారు. అయితే అనారోగ్య పరిస్థితి నుంచి బయటపడేందుకు అక్కడ...ఇక్కడ తీసు కున్న అప్పులు వడ్డీల భారమై బతుకు భారంగా మారింది.



మునిగిపోయే నావల బ్రతుకు ఏడుస్తున్న వెంకట్ రెడ్డికి మూలిగే నక్కపై తాటికాయపడిన చందాన ఆయనకు రోడ్డు ప్రమాద రూపంలో ఆయనకు మరో ప్రమాదం ఎదురైంది.

**మంచానికే పరిమితం**
జర్నలిస్టు వృత్తిలో తనదైన శైలిలో వార్తా కథనాలు రాస్తూ ప్రజల మందనలు పొందుతున్న వెంకట రెడ్డి రోడ్డు ప్రమాదం కారణంగా మంచానికి పరిమితమయ్యారు. అసలే దివ్యాంగుడు కావడంతో ఏ పని చేసుకోలేని తాను జర్నలిజమే దైవంగా వృత్తిగా భావించి ముందుకు సాగుతున్న తరుణంలో రోడ్డు ప్రమాదం రూపంలో కుటుంబం దీనస్థితికి చేరింది. ఆయన పని చేస్తే గాని కుటుంబం గడవని సమయంలో కుటుంబ పెద్ద అర్ధాంతరంగా మంచానికి పరిమితం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంస్థ యాజమాన్యం, సంస్థలో పనిచేసే తోటి మిత్రులు తమ శక్తి మేరకు ఆర్థిక సాయం అందించినా వైద్య ఖర్చులకే సరిపోయే పరిస్థితి. తన భవిష్యత్తును చూసుకొని కుమిలిపోవడం తప్ప చేసేది ఏమీ లేదని ఆ జర్నలిస్టు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం.

**దాతలు పేద విలేకరిని ఆదుకోండి :-**
రోడ్డు ప్రమాదం జరిగి అనారోగ్యంతో మంచానికే పరిమితమైన దివ్యాంగుడైన విలేకరిని దాతలు ఆదుకోవాలి. పవిత్రమైన జర్నలిజం వృత్తిలో ఉన్న తనను కాపాడాలనుకుంటే అది దాతల వల్లె అవుతుంది. జిల్లాలో జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఆదుకోవాలని వెంకటరెడ్డి కుటుంబం వేడుకుంటుంది. సహాయం చేయాలనుకునే దాతలు 8522822587 నెంబర్ కు ఫోన్ పే చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఊరికెళ్తున్నారా ఇల్లు జర భద్రం..

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను (లైవ్) ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్ఐ మేడ ప్రసాద్ మండల ప్రజలకు సూచించారు.



# మున్సిపల్ సిబ్బందికి పోస్టల్ ప్రమాద భీమా నమోదు

**కల్లూరు సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**
కల్లూరు పురపాలక సంఘం ఇన్చార్జి కమిషనర్ అరెగల సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 93 మంది మున్సిపల్ పారిశుద్ధ్య ఎలక్ట్రికల్, వాటర్ సప్లై ,బిల్ కలెక్టర్ ,తదితర సిబ్బందికి ప్రమాద భీమా పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ నమోదు కార్యక్రమం కార్యాలయం ఆవరణలోసోమవారం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, పోస్టల్ బ్రాంచ్ మాస్టర్స్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బత్తులపల్లి గ్రామంలో యూరియా స్టాక్ పాయింట్ ప్రారంభం

**కల్లూరు సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**
రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ వ్యవసాయ పంటల సీజన్ కు సంబంధించి సకాలంలో రైతులకు యూరియా అందించేందుకు గాను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి ఫలితంగా మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో కల్లూరు సొసైటీ ఆధ్వర్యంలో యూరియా స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మాదాబత్తుల రూప తో పాటు పలువురు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యూరియా స్టాక్ పాయింట్ ను ప్రారంభించి రైతులకు యూరియా పంపిణీ చేశారు.. రైతుల సౌకర్యార్థం గ్రామంలో యూరియా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సొసైటీ సీఈఓ బీరవెల్లి శ్రీనివాసరావు రైతు కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ జంగా పిచ్చి రెడ్డి, శీలం కృష్ణారెడ్డి, పొదిలి వెంకటేశ్వర్లు, కొర్ర నరసింహ పలువురు రైతు సోదరులు పాల్గొన్నారు.





**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. తెనాలికి చెందిన అన్నలూరు శ్రీహరిబాబు శిష్య బృందం ఆధ్వర్యంలో సంతోషిమాతను బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

# సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులే బిజెపిలో చేరిక

హుజుర్‌నగర్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులే పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, అడ్వకేట్ పిడమర్తి చంద్రయ్య సోమవారం బిజెపి పార్టీలో చేరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అధ్యక్షతన, ఎమ్మెల్సీ అంజిరెడ్డి సమక్షంలో అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ శాఖ వారిని సాదరంగా ఆహ్వానిస్తుందని అలాగే భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అంత్యోదయ స్ఫూర్తితో, అదేవిధంగా దేశాన్ని అభివృద్ధి చేయడం కోసమే పనిచేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ఎంతో మంది ప్రముఖులు భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని వారందరికీ కూడా సాదర స్వాగతం పలుకుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు.



# అధైర్యపడవద్దు అండగా ఉండి ఆదుకుంటా

## శివ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా



**వేములపల్లి సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన నల్లగంతుల శివ (25) ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయ తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బిఎల్ఆర్ సోమవారం శివ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసినివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య పడవద్దు నేనున్నాను అన్ని విధాలుగా అండగాఉండిఆదుకుంటానని భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య గ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పేరెల్లి నగేష్, సీనియర్ మండల నాయకులు భారీ పాండురంగం, మాజీ గ్రామపంచాయతీ సభ్యుడు రాచూరీవెంకన్న, కొమ్మనబోయిన ఆంజనేయులు మంగమ్మ, సైదులు,మహేష్, దుర్గాప్రసాద్, నరేందర్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ సమీపంలోని పిఎన్ఆర్ టౌన్షిప్ ముందు ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సూర్యాపేట డిపో మేనేజర్ లక్ష్మీనారాయణకు టౌన్షిప్ మేనేజ్మెంట్ కమిటీ వినతి పత్రం అందజేశారు. టౌన్షిప్ లో ఉద్యోగస్తులు,మహిళలు, విద్యార్థులు ప్రతిరోజు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పనుల నిమిత్తం వెళ్ళి వస్తుంటారని,టౌన్షిప్ ముందు నుంచి వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆపకపోవడం కారణంగా ప్రైవేట్ ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు.వెంటనే రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో టౌన్షిప్ కమిటీ అధ్యక్షులు చామకూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పల్లేటి అభినవ్, ఉపాధ్యక్షులు కొల్లు దామోదర్ రెడ్డి ,కోశాధికారి బొబ్బిలి వెంకన్న, రంగనేని రామారావు తదితరులున్నారు.



# నిరుపేద కుటుంబానికి చందన స్కూల్ ఆర్థిక సహాయం

### ఆర్థిక సహాయం అందజేస్తున్న చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, గోవర్ధన్

**చౌటుప్పల్ సెప్టెంబర్ 21(జనంసాక్షి)** పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు మెరుగు సత్యనారాయణ కుటుంబానికి చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, గోవర్ధన్ దంపతులు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. మగ్గంపై వస్త్రాలు నేసే సత్యనారాయణ రెండేళ్ల నుంచి పక్షవాతంతో మంచం పట్టాడు. అతని భార్య వరమ్మ పై కోతి దాడి చేయడంతో మోరీలో పడిపోవడంతో కాలు విరిగింది. వీరి ఐదుగురి కుమార్తెల్లో అజంత పోలియో వ్యాధితో 20 ఏళ్లుగా నడవలేని స్థితిలో ఉంది. ఈ కుటుంబం దయనీయ పరిస్థితిని గమనించి కుటుంబ పోషణ కోసం రామేశ్వరి, గోవర్ధన్ దంపతులు ఆర్థిక సహాయం అందించి భరోసా ఇచ్చారు.

# శ్రీరంగం రాము సేవలు అభినందనీయం

సూర్యాపేట(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో మహాలయ పక్ష అమావాస్య తిదిని పురస్కరించుకుని నిర్వహించిన వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భానుపురి సేవా బృందం శ్రీరంగాపురం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు, నిరాశ్రయులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో శ్రీరంగం రాము అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.అల్పాహార, అన్నదాన కార్యక్రమంలో భానుపురి సేవా బృందం తరుపున శ్రీరంగం రాము అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్,పబ్బతి వేణుమాధవ్, జూలకంటి నాగరాజు,యామా సంతోష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.






# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు-అడ్వకేట్ నగేష్ రాథోడ్ అన్నారు. సోమవారం నగేష్ రాథోడ్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, కోయ గోండు నాయకులైన సోయం బాపురావు, తెల్లం వెంకట్రావు లు చేస్తున్న అప్రజా స్వామిక విధానాన్ని అనుసరించి దానికి నిరసనగా వారి ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన హక్కుల పోరాట సమితి ఇచ్చిన పిలుపు మేరకు గిరిజన హక్కుల పోరాట సమితి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలలో నిర్బందించడం అప్రజా స్వామిక విధానం అన్నారు. ఈ నెల 26 న రాష్ట్ర స్థాయిలో చలో హుజుర్నగర్ -లంబాడి ల ఆత్మ గౌరవ ర్యాలీని 20 వేల మందితో చేపట్టాబోతున్నామన్నారు. అరెస్టయిన వారిలో గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయక్, గిరిజన హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా నాగు నాయక్, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

# ఐద్వా 14 జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

### ఐద్వాజిల్లా అధ్యక్షురాలు పోలేగాని వరలక్ష్మి



**వేములపల్లి సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** 2026 జనవరి 25 నుండి 28 వరకుహైదరాబాదు లో నిర్వహించే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య 14వ ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షురాలు పోలేగాని వరలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఐద్వా 14వ జాతీయ మహాసభల కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను ఎండగట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేసేందుకు సామాజిక వేత్తలు వర్తక వాణిజ్య వేత్తలు ఆర్థిక సహకారం అందించాలని ఆమె కోరారు. జిల్లాలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఐద్వా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పద్మ ఐద్వా మండల కార్యదర్శి అనిరెడ్డి మాధవి రాచూరి పద్మ రాచూరి పాపమ్మ గంగమ్మ మల్లమ్మ కుర్ర మల్లమ్మ నారమ్మ జ్యోతి రక్షిత లిఖిత తదితరులు పాల్గొన్నారు.



శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గమాత విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తొగాటి వేలాద్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మునగాల,జనంసాక్షి

# పంట నష్ట వివరాలు నమోదు చేసి పై అధికారులకు పంపించాం

**●వ్యవసాయ విస్తరణ అధికారి రావూరి విజయ వంశీ ●వ్యవసాయ శాఖ అధికారి కే అనిల్ కుమార్**





**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** మండల పరిధిలోని రామానుజగూడెం, తునికిబండ్ల, కర్ణేగూడెం,మార్కోడు గ్రామాలు, (21) తేదీ లలో కురిసిన భారీ వర్షాల కారణంగా మొక్కజొన్న పంటలు నేలకు ఒరిగిపోయాయని రైతులు చేసిన ఫిర్యాదులమేరకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణాధికారి రావూరి విజయవంశీ,బోడ విజయ్ మండల వ్యవసాయ అధికారి కె అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభావిత గ్రామాలను సందర్శించి,మొక్కజొన్న పంటలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందన్నారు సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడి పంటల ప్రస్తుత పరిస్థితులను తెలుసు కున్నామన్నారు. పంట నష్టాల వివరాలు నమోదు చేసి పైస్థాయి అధికారులకు పంపించామని తెలిపారు. భారీవర్షం కారణంగా నేల తడిసిపోవడం మొక్కలు కూలిపోవడం వలన దిగుబడి తగ్గే అవకాశం ఉందని వివరించడం జరిగిందన్నారు. రైతులు తక్షణం అనుసరించవలసిన పంట సంరక్షణ చర్యలపై సూచనలు అందించడం జరిగిందన్నారు రాబోయే రెండు రోజుల్లో వర్ష సూచన ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇంకా పరిశీలించాల్సిన మొక్కజొన్న చేలు ఉంటే సంబంధిత రైతులు అధికారులకు సమాచారం ఇస్తే వాటిని కూడా పరిశీలిస్తామని తెలిపారు వర్షాల ప్రభావంతో నేలవాలిన మొక్కజొన్న పంటను పైకి ఎత్తి కట్టుకోవాలి,ఎండిన కంకులకు చదలు పట్టకుండా విరిచి ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాత్రికేయుడిని ప్రమర్శించిన మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**రామ కొండా రెడ్డి దంపతులు**



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల నమస్తే తెలంగాణ విలేకరి మందపాటి వెంకటరెడ్డిని బూర్గంపహాడ్ మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామ కొండరెడ్డి దంపతులు సోమవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కుడికాలు(పోలియో కాలు) తొడ వద్ద ఎముక విరిగింది. శస్త్ర చికిత్స అనంతరం సారపాకలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా ఈ విషయం తెలుసుకున్న వారు వెంకట్ రెడ్డి నివాసంలో ఆయనను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. అనంతరం వైద్య ఖర్చు నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా క్రమశిక్షణతో చదవాలి

**ఎన్ఎస్ఎస్ డిస్టిక్ కోఆర్డినేటర్**





**బోనకల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** బోనకల్ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నర్సింగ్ శ్రీనివాసరావు కళాశాలలో వచ్చి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ గురించి మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు నిర్వహణ కోసం విద్యార్థులను సంసిద్ధం చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, స్పెషల్ క్యాంప్ నిర్మాణానికి సన్నద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ అంతోటి. తిరుపతి రావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు ,రాజేంద్ర కుమార్ ,లక్ష్మీకాంతం , రామకృష్ణ , రమేష్ ,రాజేందర్ , ప్రియ కుమార్ రెడ్డి , ఏ యు యం కృష్ణ, శాంతిప్రియ , గ్రంథ పాలకులు ఏ మోహన్, యు డి సి మదర్, జస్వంత్, అరుణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు టీటీడీ కళ్యాణ మండపం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్పష్టం**







కల్లూరు సెప్టెంబర్ 22(జనం సాక్షి) ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు, శుభకార్యాలు, ఇతరత్రా ఫంక్షన్లు నిర్వహించుకునేందుకు అన్ని మౌలిక వసతులతో ప్రజల సంక్షేమం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కల్లూరులో నిర్మించిన టిటిడి కళ్యాణమండపం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్పష్టం చేశారు. కల్లూరు పట్టణంలో జాతీయ రహదారి సమీపాన 30 సంవత్సరాల క్రితం నిర్మించిన టిటిడి కళ్యాణ మండపం గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయంగా మారింది. దీంతోటిటిడి ఆధ్వర్యంలో పూర్తిస్థాయి మరమ్మత్తులతో నూతన హంగులతో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా లక్షలాది రూపాయలతో తీర్చిదిద్దడం జరిగింది. కళ్యాణ మండపం నిర్వహణకు సంబంధించి రెండు సంవత్సరాలు అగ్రిమెంట్ మీద టెండర్ను కల్లూరు కు చెందిన కాంట్రాక్టర్ తల్లపు రెడ్డి అనిమిరెడ్డి దక్కించుకున్నారు. సదరు కాంట్రాక్టర్ కల్లూరు పట్టణానికి చెందిన ఎనుముల రుక్మిణి రాము యాదవ్ లకు కళ్యాణ మండపం నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. ఈ నేపద్యంలో నూతన హంగులతో సిద్ధమైన కళ్యాణ మండప పున ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు సాధారణ బడ్జెట్ లో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన ప్రాంగణంలో శుభకార్యాలు చేసుకోవటానికి విలుగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కల్లూరు లోని టీటీడీ ఫంక్షన్ హాల్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. నూతన హంగులతో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన టిటిడి కళ్యాణ మండపం నిర్వహణ బాధ్యత లు నిర్వహిస్తున్న ఏనుముల రాములరుక్మిణి యాదవ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వపరంగా మంజూరైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ వంటి కార్యక్రమాలను, ఇతరత్రా సమావేశాలను టిటిడి కళ్యాణ మండపంలో జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ శ్రేణులు టిటిడి కళ్యాణమండపం ద్వారా అందించే సేవలను ఫేస్బుక్ వాట్సప్ ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.. ఈ సందర్భంగా కళ్యాణమండపం నిర్వాహకులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ, ఏనుగు సత్యంబాబు, మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారామారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు, భాగం ప్రభాకర్ చౌదరి, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, బొల్లం రామారావు, ప్రముఖ కాంట్రాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లపురెడ్డి అనిమిరెడ్డి, ఎనుముల రాము రుక్మిణి యాదవ్, యర్కా రెడ్డి వెంకట్ రెడ్డి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, కె.వి.ఆర్. తూము వీరభద్రరావు, ఉప్పన రాంబాబు, ముకర విజయరావ్, పెద్ద బోయిన శ్రీనివాసరావు,, పొన్నూరు వెంకటేశ్వరరావు, బొల్లం శంకర్, బొల్లం ఉపేందర్ , బైర్ల కాంతారావు, తోట సుబ్బారావు,ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బాజీ బాయ్,నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి : ఏళ్ల బుచ్చిరెడ్డి





**రామన్నపేట, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** వయో వృద్ధులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని ఏబీఆర్ నాగమణి ట్రస్ట్ చైర్మెన్ ఏళ్ల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తల్లితండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమంపై మండల అవగహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... వయో వృద్ధులకు పూర్తిగా ఉచిత వైద్యం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. డెడికేటెడ్ హెల్ప్లైన్ను ఏర్పాటు చేయాలన్నారు. 2019 సవరణ చట్టంను వెంటనే అమోదింపచేసి, 2007 చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు పరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే చార్జీల్లో గతంలో లాగా మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థాన చైర్మెన్ ఏళ్ల నాగమణిరెడ్డి, టాస్క్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు నర్సయ్య, టాస్క్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ప్రతికంఠ పూర్ణ చంద్రరాజు, మెర్రగుంట వెంకటేశం, నాయకులు కూనూరు సుదర్శన్, జెల్ల శ్రీరాములు, మిర్యాల భాస్కర్, దంతూరి యాదగిరి, బందారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## జయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అలంకరించారు.సంప్రదాయ దుస్తులను ధరించిన చిన్నారులు తమ తోటి మిత్రులతో కలిసి బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యం చేశారు.వేడుకల అనంతరం బతుకమ్మలను పాఠశాల సమీపంలోని సద్దుల చెరువులో వదిలారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.బతుకమ్మ పండుగ గొప్పతనం, ప్రాధాన్యత విద్యార్థులకు తెలిసేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల పిహెచ్సి లో -స్వస్థ్ నారి, సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరం

**రామన్నపేట, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో నిర్వహించే స్వస్థ్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ సి డి డాక్టర్ సుమన్ కళ్యాణ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్త్ చెకప్ వచ్చిన మహిళలకు బీపీ, షుగర్, రక్త, మూత్ర పరీక్షలు, గర్భిణీ స్త్రీ ల పరీక్షలు, గర్భకోశ సంబంధ పరీక్షలు, సాధారణ జబ్బులకు చికిత్సలు, చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించారు.ఈ మెడికల్ క్యాంపులో గైనకాలజిస్ట్ వైద్యురాలు డాక్టర్ అలివేలు, జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ నవీన, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 232 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అశ్విని కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్సి సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## గర్భిణి స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అవగాహన..!

**అడవిదేవులపల్లి సెప్టెంబర్ 22( జనంసాక్షి)** పోషణ అభియాన్ లో భాగంగా హరిజన కాలనీలోని అంగవాడి కేంద్రాలలో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహారం తినేటప్పుడు చేతులను శుభ్రం చేసుకోవాలని మనం తినే ఆహారం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు.కిశోర బాలికలకు గర్భిణీలు ఐ.ఎఫ్.ఏ మత్రాలు వాడటం వలన రక్తహీనతకు గురికాకుండా కాపాడుకోవచని అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ముఖ్యంగా రక్తహీనత రాకుండా ఉండడానికి ప్రతిరోజు పోషక విలువలు కలిగిన ఆహారాలు పండ్లు పాలు గుడ్డు ప్రతి ఇంట్లో ఆకుకూరలు కూరగాయలు పండ్ల తీసుకోవాలని తెలియజేశారు.పోషణ సక్రమంగా లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవన్నారు,పోషక విలువలు ఉండే భోజనం తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది అంగన్వాడీ సెంటర్ లలో విద్య తో పాటు 3-6 సం.ల పిల్లలకు ఒక పూట సంపూర్ణ భోజనం అందిస్తున్నారని తెలిపారు.ఆట పాటల ద్వారా విద్య ని అందించే సిలబస్ ఉంటుంది అని వివరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ లుశోభ, రమాదేవి, నారాయణమ్మ,మణేమ్మ,కలకొండ రేణుక ఆయాలు కలకొండ చంద్రకళ,గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో జిల్లాస్థాయి పాటల పోటీలు నిర్వహణ

### మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** గాన గంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఐదవ వర్ధంతి సందర్భంగా జిల్లా స్థాయి పాటల పోటీలు హుజూర్ నగర్ లో గురువారం నిర్వహిస్తున్నట్లు మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల బాలికలకు, పెద్దలకు రెండు కేటగిరీలుగా ఈ పోటీలు నిర్వహించి, ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానిక సృజన కాన్సెప్ట్ స్కూల్ నందు ఉదయం నుండి సాయంకాలం వరకు పాటల పోటీలు జరుగుతాయి. అదే రోజు సాయంకాలం పుర ప్రముఖులచే ప్రశంసా పత్రం జ్ఞాపిక, నగదు పురస్కారం. ఇవ్వబడుతుంది. జిల్లాలో సంగీత, సాంస్కృతిక పురోభివృద్ధి ధ్యేయంగా మనం వికాస వేదిక పనిచేస్తున్నట్లు పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. ఆ మహా గాయకునికి సూర్యాపేట పట్టణంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని వారికి ఆరోజు ఘనమైన నివాళి అర్పించాలనీ కోరారు. కళాకారులలో దాగి ఉన్న ప్రతిభని ప్రోత్సహించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పాటల పోటీల నిర్వహణ కు గుండా రమేష్ సహకరిస్తున్నట్లు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

నిరంతర ప్రక్రియని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ అర్తి కేశవులు కాంగ్రెస్ నాయకులు అనిరెడ్డి వెంకటరెడ్డి, ఇటికాల శ్రీనివాస్, షేక్ జానిమియ ,దుబ్బ నాయక్ , భూక్య సందీప్ రాథోడ్, బొల్లక సైదులు, పేరం మస్తాన్, బొల్లక కొమ్ములయ్య, బొల్లకరాము, జమ్ల నాయక్, బొల్లక లింగయ్య, లచ్చయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఆసరా



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** ఆపదలో ఉన్న లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఆసరాగా ఉపయోగపడుతుందని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు లు అన్నారు. సోమవారం 37,500 ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను కోల శ్రీనివాస్ గౌడ్, కోల సాయికుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ, ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా బిల్లులు మంజూరు చేస్తున ఘనత మంత్రి ఉత్తమ్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కోలమట్టయ్య, నందిగామ సైదులు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిబొడ్డు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అవలంబించుకోవాలి

### అనాధ పిల్లలకు నా వంతు కృషి చేస్తా : ఎస్సై మోహన్ బాబు



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని పెంపొందించుకోవాలని హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు అన్నారు. సోమవారం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జక్కుల గురవయ్య సంధ్యారాణిల కుమారుడు యాక్షిత్ నాద్ పుట్టినరోజు సందర్భంగా హుజూర్ నగర్ లోని జిప్స్ అనాథ పిల్లలకు టిఫిన్ ప్లేట్లు, వాటర్ బాటిల్స్, మిఠాయిలు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఎస్సై మోహన్ బాబు మాట్లాడుతూ గతంలో కూడా నేను అనాధ పిల్లలకు, ఆశ్రమాలకు చేయూత అందించానని ఇప్పుడు కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. అనంతరం జక్కుల గురవయ్యసంధ్యారాణి, ఎస్సై మోహన్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనాధ పిల్లలు ఆనంద వ్యక్తం చేశారు.

# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం మహాలయ పక్ష అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్నేహితులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. మహాలయ పక్ష అమావాస్య రోజున చేసే అన్నదానం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్



రెడ్డి, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ఈగ దయాకర్, రవ్వ కేశవరెడ్డి, గుండా వెంకన్న, గోపారపు రాజు, కొండా శ్రీనివాసరావు, బచ్చు పురుషోత్తం, బొల్లం సురేష్, చందా రాజశేఖర్, నెమిలిపురి నరేందర్, ఉప్పలంచ కృష్ణ, చిత్తలూరి శ్రీధర్ రావు, కర్నాటి వంశీ, గుడిపాటి రమేష్, నరేంద్రుని విద్యాసాగర్, బెలిదే అంజయ్య, గోరెంట్ల సంపత్, పబ్బా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న డిఎస్పి..

**కోదాడ, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**
ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసి కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. కోదాడ పట్టణానికి చెందిన బాడిశ సత్యనారాయణ అనే వ్యక్తి పుట్టుకతో ఒక కాలు పోగా, మధ్యలో రోడ్డు ప్రమాదంలో మరొక కాలు కోల్పోయాడు. దీంతో ఇంట్లో నుంచి కదలేని పరిస్థితి. కుటుంబ భారాన్ని పోషించేందుకు చేతుల సాయంతో కుట్టుమిషన్ నేర్చుకున్న సత్యనారాయణ రోజు ఇంటి నుంచి మిషన్ దగ్గర రావడానికి ట్రై సైకిల్ లేకపోవడంతో ఆటోకి రోజుకు 200 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. సత్యనారాయణ దుస్థితిపై పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి దివ్యాంగుడికి తన సొంత ఖర్చులతో ట్రై సైకిల్ కొనుగోలు చేశాడు. తన అతని ఇంటికెళ్లి ట్రైసైకిల్ అందజేశారు.

## నేడు పోచంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషాలిటీ మెడికల్ క్యాంపు



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 22(జనం సాక్షి):
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 23వ తేదీ మంగళవారం నాడు ప్రత్యేక వైద్య నిపుణులతో స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్టు ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీ వైద్య స్పెషలిస్ట్, పిల్లల వైద్య స్పెషలిస్ట్, కంటి వైద్య స్పెషలిస్ట్, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ వైద్యులు హాజరై ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించనున్నామని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించబడనున్న ఈ శిబిరం తేదీ 23.09.2025 మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనుందని, హాజరయ్యే వారు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు.



## నైపుణ్యమైన క్రీడాకారులను తయారు చేస్తున్నాం

**కోదాడ, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):**
శుక్రవారం కోదాడలో యం యస్ జూనియర్ కళాశాల లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రథమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ సభ్యులను గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో నైపుణ్యమైన క్రీడాకారులను తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు, కోశాధికారి సైదులు, వేనేపల్లి శ్రీనివాసరావు, పందిరి నాగిరెడ్డి, కోటయ్య, శెట్టి రామచంద్రయ్య, శ్రీనివాస రెడ్డి, రా%శీ%కోటి, రమేష్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



**పట్టణంలోని సీతారాం నగర్ లో కనకదుర్గ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి కాల్వకట్ట బజార్ లో డేర్ అండ్ డాషింగ్ యూత్, శ్రీరామ యూత్, సీతారాం నగర్ యూత్, నవ యువత యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారు నాలుగు విగ్రహాలకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ లు సోమవారం కొబ్బరికాయ కొట్టి, పూజ ప్రారంభించారు.**
హుజూర్ నగర్, జనంసాక్షి



## ఎంబిబిఎస్ సీటు సాధించిన మనీషాకు ఘన సత్కారం

**చింతకాని , సెప్టెంబర్ 22(జనంసాక్షి)**
చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థిని గార్లపాటి మనీషా తొలి రౌండ్ లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. మనీషా శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థి కావటంతో పాఠశాలలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెను శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆమె మున్ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు. ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి ప్రభుత్వ కళాశాలలో మొదటి కౌన్సిలింగ్ లోనే ఉచిత సీటు లభించటం గర్వకారణమన్నారు. వైద్య విద్యలో రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బోడేపూడి కిరణ్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు రేణుక, పార్వతి, సురేష్, కిరణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



కోదాడ, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):
కె.ఆర్.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల
ఫైర్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాలలో, పట్టణాలలో, విద్యాసంస్థలలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం, ఫైర్ స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పటమే కాకుండా ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపుతామని అన్నారు. పండుగ దినాలలో, వేడుకలలో బాణాసంచా కాల్చేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కేవలం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడే కాకుండా అత్యవసర పరిస్థితులలో కూడా సేవలందిస్తామని, ప్రజలను రక్షిస్తామని వారన్నారు. మంటలను అదుపులోకి తీసుకురావడం, ఫైర్ సిలిండర్లను ఉపయోగించే తీరు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి ,అధ్యాపకులు ఆర్. పిచ్చి రెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, జి. యాదగిరి, వి. బలభీమరావు, ఆర్. రమేష్,ఎం. రత్నకుమారి,బి.రమేష్ బాబు ,జి.వెంకన్న, కె.రామరాజు, జి. రవి కిరణ్, కె. సతీష్, జి. నాగరాజు, పి. తిరుమల, ఈ. నరసింహారెడ్డి, ఎస్. గోపికృష్ణ, ఎస్.కె.ముస్తఫా, ఎస్. కె. ఆరిఫ్,ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్ .చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి.ఎస్. రావు, ఫైర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



కామేపల్లి మండలంలో లిపండితాపురంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



# మాకుటుంబం ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటాము

## రాష్ట్రనాయకులు డాక్టర్ దయానంద్

**పెనుబల్లి, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎం ఎల్ ఏ గా ఉంటూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూనే ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ తరపునసేవా కార్యక్రమాలు మాకుటుంబం మా ప్రాణం ఉన్నంతవరకుకొనసాగిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు,సోమవారం దయానంద్‌పెనుబల్లి మండలంపెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రసుమారు 200 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ కాలేజీ యూనిఫామ్‌అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలం లో సత్తుపల్లి మండలం లో ప్రభుత్వ పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సుమారు 250 మందికి సైకిళ్ల ను అందించటం జరిగిందనిఅన్నారు, 1500 మంది ప్రభుత్వ కాలేజీ స్టూడెంట్స్ కు నోట్ బుక్స్, యూనిఫామ్ అందించామనిఅన్నారు, సత్తుపల్లి నియోజకవర్గం లో సుమారు 30,000 మందికి ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ లు ఇప్పించటం జరిగిందని తెలిపారు. సత్తుపల్లి రూరల్ సీఐ మత్తులింగం మాట్లాడుతూ విద్యార్థుల్లో సబ్జెక్టు, నాలెడ్జి, తెలివితేటల తోపాటు ఏదైనా సాధించగలను అనే ఆత్మస్థైర్యం ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ రాజు బోయిన కోటేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, ఈడా కమలాకర్, దొంతు మాధవ,మేక తొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్,వంగా దామోదర్ మల్లెల రాజా, వంగా చెన్నారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోదాడ పట్టణ సీఐ శివశంకర్ కు మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఆధ్వర్యంలో అభినందనలు



**కోదాడ టౌన్ సెప్టెంబర్ 22 ( జనంసాక్షి )**
కోదాడ సీఐ శివ శంకర్ నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా రివార్డు తీసుకోవడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు.సోమవారం కోదాడ పట్టణ సీఐ కార్యాలయంలో ఇటీవల ఎస్పీ నుండి రివార్డు పొందిన సీఐ శివశంకర్ కు స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్లతో కలిసి ఘనంగా అభినందించి మాట్లాడాతూ కోదాడ పట్టణంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయాలని కోరారు.విధి నిర్వహణలో అంకితభావం, శాంతిభద్రతలకు నిరంతర కృషి చేస్తున్న పోలీస్ అధికారులకు ప్రజల నుండి నిత్య ఆదరణ ఉంటుందన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించి భవిష్యత్తులో సీఐ శివశంకర్ మరెన్నో అవార్డులు రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి జన్మదిన వేడుకలు

**ఖమ్మం , సెప్టెంబర్ 22(జనంసాక్షి)**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 36 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం వాసవి క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి రామ్మోహన్ రావు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమంనివాసం పొట్టి శ్రీరాములు రోడ్డులో అయన ఇంటిముందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ బి ఐ టి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ , వి ఎన్ డైమండ్ కె సి జి ఎఫ్ కె కడవెండి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వి సి పసుమర్తి నాగలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పోరేటర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అని పేద ప్రజలకి పుట్టినరోజునాడు అన్నదానం చేయడం , అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పది అని వారు అన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఖమ్మం సెక్రటరీ వెచ్చా కృష్ణమోహన్ ట్రెజరర్ పసుమర్తి శ్రీనివాసరావు, గాంధీ చౌక్ వాసవి క్లబ్ అధ్యక్షురాలు గన్నారం వాసవి వెచ్చ వీణ ధనారపు లక్ష్మీ భవాని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.





## ఫోటోగ్రఫీ రంగంలో ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ శిక్షణ తరగతులు

**ఖమ్మం , సెప్టెంబర్ 22(జనంసాక్షి)**
ఖమ్మం నగరంలో ఫోటోగ్రాఫర్స్ కి తమిళనాడుకు చెందిన ప్రముఖ మోడలింగ్ ఫోటోగ్రాఫర్ ప్రసన్న వెంకటేష్ చే వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, లైట్ మేనేజ్మెంట్, మోడ్రన్ ఫోటోగ్రఫీ, అనే అంశాల మీద శిక్షణా తరగతులు ఆర్కే బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో వందల మంది ఫోటోగ్రాఫర్లు విచ్చేసి పలు అంశాల అవగాహన పెంచుకోవడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా లైట్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం చాలా మంచి విషయమని సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే బృందం సీనియర్ ఫోటోగ్రాఫర్స్ సిఎన్‌సి శ్రీనివాస్, నాగరాజు దేవర, నిరుడు తిరుపతి రావు, కమటం రఘు, లాస్య అంజి, చింతల ఫణిందర్, ముదుసు రంజిత్, కేస్ బాబా ఐ మార్క్ జగన్, సతీష్ రెడ్డి, పవన్, మోహన్, పగడాల నాగరాజు ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పలు సమస్యలపై దరఖాస్తులు

**బోనకల్ ,సెప్టెంబర్ 22(జనంసాక్షి):**
బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు సోమవారం ప్రజావాణి కార్యక్రమం తహసీల్దార్ మద్దెల రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చొప్పకట్లపాలెం గ్రామంలో ఓ రైతు ఎన్ఎస్పీ కెనాల్ ను ఆక్రమించి తన పొలానికి వెళ్ళనీయకుండా ఇతర రైతులు ఇబ్బంది పెడుతున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని దరఖాస్తు ఇచ్చారు. అదేవిధంగా బోనకల్ క్రాస్ రోడ్ లో మౌలిక వసతులు కల్పించాలని ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... క్రాస్ రోడ్ లో విద్యుత్ దీపాలు మరుగుదొడ్లు మౌలిక వసతులు లేకపోవడంతో ప్రయాణికులకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో విద్యార్థులు, మహిళలు భయాందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు విద్యుత్ దీపాలు మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలని ప్రజావాణిలో అధికారులను కోరారు. ఈ సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, మండల పరిషత్ సూపరిండెంట్ అశోక్ కుమార్, ఎంఈఓ దామాల పుల్లయ్య ,ఏవో వినయ్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ నవీన్ కుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఏపీఎం వెంకటేశ్వర్లు, విద్యుత్ అధికారులు, వైద్య అధికారులు తదితర ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.







## అక్రమఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఎస్ ఐ వీరేందర్ మూడు ట్రాక్టర్లు సీజ్

చింతకాని సెప్టెంబర్ 22 (జనం సాక్షి)
చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లిలో గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 03 ట్రాక్టర్లను చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వీరేందర్ హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా ఏర్పాటు చేశామని, ప్రజలు కూడా సహకరించి సమాచారం అందించాలని కోరారు.

